క్లుప్తంగా

రాచకొండను అభివృద్ధి చేస్తా

● ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్ రూరల్: రాచకొండ ప్రాంత్రాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలోని ఆదిమహావిష్ణువు దేవాలయంలో శుక్రవారం నిర్వహించిన స్వామి వారి కల్యాణమహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి,మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు,చౌటుప్పల్ ఆర్డీఓ వి.శేఖర్‌రెడ్డి, ఏసీపీ పటోళ్ల మధుసూదన్‌రెడ్డి,తహసీల్దార్ హరికృష్ణ, వరకాంతం జంగారెడ్డి,బక్క భీమిరెడ్డి, రాజుగౌడ్,ఆకుల ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

భువనగిరి : పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల వద్ద అండర్ పాస్ నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ఎన్జీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొలుపుల అమరేందర్, మాజీ జెడ్పీటీసీ బీరు మల్లయ్య, బీఎస్పీ నాయకుడు బట్టు రాంచంద్రయ్య, నాయకులు కొండమడుగు నర్సింహ, బాలరాజు, బట్టుపల్లి అనురాధ, పాండు, ఏపీ కిరణ్ కు మార్, వెంకటేష్, అన్నంపట్ల కృష్ణ, పల్లెర్ల అంజయ్య, కృష్ణ, వెంకట్‌గౌడ్‌పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ మధ్య ఘర్షణ

భువనగిరిటౌన్ : పట్టణంలోని రావిభద్రారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం జరిగిన కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. లబ్ధిదారులకు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కళ్యాలక్ష్మి, షాదీముబాకర్ చెక్కులు పంపిణీ చేస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కౌన్సిలర్లను స్టేజీపైకి పిలువకపోవడంతో వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు రత్నపురం బలరాం కలగజేసుకుని ఇది ప్రభుత్వ కార్యక్రమం అని, అన్ని పార్టీలను ఆహ్వానించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణకు దారితీసింది. పోలీసులు కలగజేసుకుని వారికి సర్దిచెప్పారు. అధికారిక కార్యక్రమాన్ని పార్టీ కార్యక్రమంగా మార్చారంటూ రత్నపురం బలరాం ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ ప్రతినిధులు అధికారులను పక్కన పెట్టి వేదికపై కూర్చున్నారని ఆరోపించారు.

స్వామి వివేకానంద ఆశయసాధనకు కృషి చేయాలి

భువనగిరి : స్వామి వివేకానంద ఆశయసాధనకు యువత కృషి చేయాలని పట్టణ ఏబీవీపీ తెలంగాణ జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ విష్ణువర్ధన్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకునిశుక్రవారం పట్టణంలోని ఎంఎస్ఆర్ గార్డెన్‌లో డ్రగ్స్, సోషల్ మీడియా యాప్‌లపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఈ సదస్సులో ఎస్సై కుమార స్వామి, ఏబీవీపీ విభాగ్ కన్వీనర్ సుర్వి మణికంఠ, జిల్లా కన్వీనర్ దీపిక, నితీన్, నీలకంఠ పాల్గొన్నారు.

విద్యార్థులకు కుంగ్‌ఫూ శిక్షణ

యాదగిరిగుట్ట: స్వామి వివేకనంద జయంతి, యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని యాదగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బీజేపీ యువ మోర్చా జిల్లా కోశాధికారి ఎరుకల చైతన్య గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం కుంగ్ ఫూపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నరసింహారావు, టైగర్స్ కుంగ్ ఫూ అడాడమీకి చెందిన మాస్టర్ ఎర్ర మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ, సాయినాథ్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

మోత్కూరు : మండలంలోని దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఆ గ్రామానికి చెందిన అండెం దయాకర్‌రెడ్డి ఆయన తల్లిదండ్రులు రాంరెడ్డి, సత్తమ్మల జ్ఞాపకార్థం అందించిన స్టడీ మెటీరియల్‌ను శుక్రవారం ఇండియన్ రెడ్‌క్రాస్ యాదాద్రి జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేషం, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మోత్కూరు యూనిట్ ప్రధాన కార్యదర్శి వల్ల బాయ్, మాజీ సర్పంచ్ అంజయ్య పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం బండి దయాకర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్స్ అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి కృష్ణగౌడ్, ప్రధానోపాధ్యాయులు గురునాథం, బండి శేఖర్, రెవెల్లి అశోక్, తోట మహేశ్, కందాల శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఈఓ నిర్ణయాలతో భక్తులకు ఇబ్బందులు

యాదగిరిగుట్ట: భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ఈఓ వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య అన్నారు. శుక్రవారం ఆయన యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈఓ నిర్ణయాలతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీలు పల్లా వెంకట్‌రెడ్డి, తోటకూరి అనురాధ, మాజీ సర్పంచ్‌లు కసావు శ్రీనివాస్, తోటకూరి బీరయ్య, వెంకటయ్య, వెంకటచారి, అయిలయ్య, జహంగీర్‌గౌడ్ పాల్గొన్నారు.

వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం జిల్లాలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాల దగ్గర భక్తులు బారులుదీరి ఉత్తర ద్వారం నుంచి స్వామివారిని దర్శించుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



భూదాన్‌పోచంపల్లి : లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



రాజాపేట : సంకల్పసిద్ధి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో..



స్వర్ణగిరి క్షేత్రంలో తులాభారం వేసుకుంటున్న మాజీ మంత్రి జానారెడ్డి



భువనగిరి : స్వర్ణగిరి క్షేత్రంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, నాయకులు



చౌటుప్పల్ : బాలాజీ దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



మోత్కూరు : వేంకటేశ్వర స్వామి ఆలయంలో..



సంస్థాన్ నారాయణపురం: లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



వలిగొండ : మత్స్యగిరి ఆలయంలో..



రామన్నపేట : సిరిపురంలో..



బీబీనగర్‌లో..

క్రీడలకు అధిక ప్రాధాన్యం



క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

అడ్డగూడూరు : ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్లు బాలెంల విద్యాసాగర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ చంద్రయ్య, మాజీ సర్పంచ్ జోజి, పాండు, సైదులు, రాజశేఖర్, నరేష్, సాయి పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

రాజాపేట : మండలంలోని దూదివెంకటాపురం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆరుగురు విద్యార్థులకు శుక్రవారం భువనగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు కరిపె నర్సింగరావు, మాజీ అధ్యక్షుడు బండారు శ్రీనివాసరావు, డిప్యూటీ గవర్నర్ సింగబోయిన న ర్సింహ యాదవ్, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, శెట్టి బాలయ్య యాదవ్, పలుగుల ఆగేశ్వరావు, కొమటిరెడ్డి మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఆరోపణలు నిరూపిస్తే రాజీనామా చేస్తా

● ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట రూరల్: తనపై మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత చేసిన ఆరోపణలను నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ నమూనాకి భూమి పూజ, పట్టణంలోని మజీద్ వద్ద ఉర్దూ పాఠశాలను, మండలంలోని మైలార్‌గూడెం, దాతర్‌పల్లి, చొల్లేరు, మాసాయిపేట గ్రామాల్లో సీసీ రోడ్లకు, శంకుస్థాపన, వంగపల్లి, చిన్నకందుకూరు గ్రామాల్లో పీఏసీఎస్ షాపింగ్ కాంప్లెక్స్‌లను ఆయన ప్రారంభించారు. దాతర్‌పల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలోని సర్వే నెంబర్ 472,473 లో 7ఎకరాల 27 గుంటల భూమికి సంబంధించి తన పేరు, అనుచరుల పేర్లు ఉన్నట్లయితే తాను శాసన సభ్యుడిగా రాజీనామా చేస్తానన్నారు. లేదంటే మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత రాజకీయ సన్యాసం తీసుకోవాలని సవాల్ విసిరారు. మాజీ ఎమ్మెల్యే పదవి కోల్పోవడంతో మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఆయా కార్యక్రమాల్లో కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐనాల చైతన్య రెడ్డి, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజ్ గౌడ్, గుండ్లపల్లి భరత్ గౌడ్, ముఖ్యర్ల మల్లేష్ యాదవ్, బిక్షపతి, ఎరుకల హేమేందర్ గౌడ్, కాల్నె భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని నల్లగొండ మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం కో ఆర్డినేటర్ మద్దిలేటి పసుపుల అన్నారు. శుక్రవారం పోచంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్, చింతబావి గ్రామాల్లో నిర్వహించిన ప్రత్యేక శీతాకాల శిబిరాన్ని రాష్ట్ర ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నర్సింహతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ చైర్మన్ హరిప్రసాద్, కౌన్సిలర్లు దారెడ్డి మంజుల వేణుగోపాల్‌రెడ్డి, కొంగరి కృష్ణ, మాజీ సర్పంచులు దారెడ్డి మల్లారెడ్డి, బాలంచంద్రం గౌడ్, ఇటమోని నరేందర్, కొండమడుగు రాజు, ఇడమోని అంజయ్య, హెచ్ఎం మధుబాబు, కుక్కలి మహేశ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్లు దుర్గం సాయివర్దన్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంజీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ మద్దిలేటి పసుపుల

రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



భువనగిరి : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : రైతు భరోసా పథకం కింద ఏడాదికి ఎకరానికి రూ. 15వేలు ఇవ్వాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హమీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంల ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, నాయకులు రామకృష్ణ, ఉడుత భాస్కర్,కృష్ణాచారి, శ్రీశైలం, ఆంజనేయులు, కృష్ణారెడ్డి ఎండీ మహమ్మద్, నరసింగరావు, రమేష్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పూజారి కుమార స్వామి, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ, బోగ శ్రీనివాస్, బైరి మహేందర్, ఎ.శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి, రాజు, కిషన్, శంకర్, శ్రీకాంత్, వెంకటేష్, వాసు పరుశరాములు, అజయ్ పాల్గొన్నారు.

మోటకొండూర్: ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు అనంతుల పాండు రంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసరి తిరుమలరెడ్డి, ఉపాధ్యక్షులు మల్ల అశోక్, ఆలేటి నాగరాజు, బాల్ద నర్సింహులు, భూమండ్ల సతీష్, శనిగారం ప్రదీప్, గడ్డం రమేష్, పురుమ తిరుమలేష్, రేగు ఇస్తారి తదితరులు ఉన్నారు.

లింగస్వామికి డాక్టరేట్



రామన్నపేట: మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన వీరమళ్ల లింగస్వామిగౌడ్‌కు డాక్టరేట్ లభించింది. అనాటమీ విభాగంలో మోకాలి కీలు దానిలోని వివిధ లింగ్‌మెంట్స్‌పై చేసిన పరిశోధనలకు ఆయనకు మహారాష్ట్రలో పూణేలోని డాక్టర్ డీవై.పాటిల్ విద్యాపీట్ యూనివర్సిటీ డాక్టరేట్‌ను అందించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని నీలిమ మెడికల్ కాలేజీలో మెడికల్ అనాటమీ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. లింగస్వామికి డాక్టరేట్ రావటం పట్ల పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఫార్మా రంగంలో ఉజ్వల భవిష్యత్తు

యాదగిరిగుట్ట రూరల్: రానున్న రోజుల్లో ఫార్మసీ రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని స్వామి వివేకానంద ఫార్మసీ కళాశాల డైరెక్టర్ కె. ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని వంగపల్లి గ్రామంలోని స్వామి వివేకానంద కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. హేమామాలిని, హెచ్ఓడీ డా. ఎల్ఎమ్. గిరి, ఏడీఈ వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

సహకార సంఘాల బలోపేతానికి కృషి చేశా



మాట్లాడుతున్న గొంగిడి మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట రూరల్: సహకార సంఘాల బలోపేతానికి కృషి చేశానని మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభ సమావేశంలో ఆయన మాట్లాడారు.. అంతకుముందు వంగపల్లి, చిన్నకందుకూరు గ్రామాల్లో నిర్మించిన పీఏసీఎస్ స్టోరేజ్, అగ్రి అవుట్ లేట్ సంఘ షాపింగ్ కాంప్లెక్స్ భవనాలను ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు ఇమ్మడిరాంరెడ్డి, నర్సింహా రెడ్డి, బాల్‌నర్సయ్య, భాస్కర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, బ్రాంచ్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, సీఈఓ భద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలు, కళాశాలల్లో సంక్రాంతి సంబరాలు

భువనగిరి : పట్టణంలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని జీనియస్ హైస్కూల్‌లో ముగ్గుల పోటీలను నిర్వహించి భోగి మంటలు వేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బొజ్జ సూర్యనారాయణరెడ్డి, ప్రిన్సిపల్ స్వర్ణలత, ఏఓ రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్థానిక శ్రీ నవభారత్ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులు ముగ్గులు వేశారు. భోగి మంట వేసి ఆడి పాడారు.

యూనిటీ కళాశాలలో..

మండలంలోని రాయగిరి గ్రామ పరిధిలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో ముగ్గులు పోటీలు, నాట్య ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ ప్రభాకర్‌రెడ్డి,డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఎంఎస్ సరిత, ఏఓ సునీత, హెచ్ఓడీ సురేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని మోడల్ స్కూల్, కృష్ణవేణి టాలెంట్‌స్కూల్‌లో శుక్రవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గులను పోటీలను నిర్వహించారు. అలాగే భోగి మంటలు వేసి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నవీన్‌కుమార్, కృష్ణవేణి స్కూల్ కరస్పాండెంట్ వంగూరి పాండు, స్వాతి, ప్రిన్సిపల్ విశ్వనాధం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ యూనివర్సిటీలో..

దేశ్‌ముఖిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో సంక్రాంతి సంబరాలను కనులపండువగా నిర్వహించారు. విద్యార్థులకు సాంప్రదాయ వంటకాలు, రంగవల్లులు, గాలిపటాల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ ఎం.సుబ్బారావు, డీన్లు, హెచ్ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్‌లో శుక్రవారం సంక్రాంతి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భోగి మంటలను మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. హరిదాసు వేషధారణలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. పాఠశాల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల ఆధ్వర్యంలో చిన్నారుల తలపై భోగి పండ్లు పోశారు.

గాయత్రి పాఠశాలలో..

శ్రీ గాయత్రి విద్యాసంస్థల్లో శుక్రవారం ముగ్గులు , క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ బండారు మయూరి రెడ్డి , కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని సాయి చైతన్య ఉన్నత పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బి.రవీందర్‌రెడ్డి, కరస్పాండెంట్ బి.కవిత, ఉపాధ్యాయులు సైదులు, వసీమా, సంపూర్ణ సాగరిక, పాషా, నవీన్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ అంజయ్య పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని అంబాల ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో భోగి మంటలు వేశారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లింగయ్య, ఉపాధ్యాయులు నవ్య, శివ కుమార్, భాగ్యలక్ష్మి, వసుమతి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి పాఠశాల హెచ్ఎం డాక్టర్ కె. శ్రీనువాసరావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటనర్సయ్య, శంకర్, విజయ్‌కుమార్, షమీమ్, త్యాగరాజు, సమీన, నాగమల్లు, విజయ పాల్గొన్నారు.

రాజాపేట : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని బొందుగుల, నెమిల ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



భువనగిరి : నవభారత్ డిగ్రీ కళాశాలలో భోగి మంట వేసిన విద్యార్థినులు



భువనగిరి : జీనియస్ హైస్కూల్‌లో..



చౌటుప్పల్ : ట్రినిటీ స్కూల్‌లో భోగి మంట వెలిగిస్తున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు



చౌటుప్పల్ : గాయత్రీ పాఠశాలలో..



ఆత్మకూరు(ఎం): పల్లెర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో ముగ్గుల పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు



గుండాల: అంబాల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులపై భోగి పండ్లు పోస్తున్న ఉపాధ్యాయులు



మోత్కూరు : సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



భూదాన్‌పోచంపల్లిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో..



రాజాపేట : నెమిల ఉన్నత పాఠశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



భూదాన్‌పోచంపల్లి : విజ్ఞాన్ యూనివర్సిటీలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం కాంగ్రెస్ నాయకుడు ఉప్పల లింగస్వామి, ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలచంద్ర స్వామిజి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, కేంద్రం నిర్వాహకురాలు లావణ్య పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఏఎస్ఐ మృతి



యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని పెద్దకందుకూరు గ్రామానికి చెందిన ఏఎస్ఐ గంధమల్ల నరసింగరావు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. ఆయన ఆలేరు పోలీస్ స్టేషన్‌లో గత కొంత కాలంగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా ఆయన కుటుంబ సభ్యులను యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండల్ రావు, హెడ్ కానిస్టేబుల్ రవీందర్ పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.

సమస్యలు పరిష్కరించాలి

చౌటుప్పల్ రూరల్: అద్దె బస్సుల యాజమానుల సమస్యలు పరిష్కరించాలని అద్దె బస్సు యాజమానుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహిపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని ఎల్లగిరి గ్రామంలో శుక్రవారం అద్దె బస్సుల యాజమానుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అబ్బ మధుకర్‌రెడ్డి, సత్యంబాబు, ప్రభాకర్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

మోత్కూరు : మండలానికి చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ.సవీర్, పురుగుల నర్సింహ, ఎండీ.అయాజ్, వెంకన్న గౌడ్, నరేందర్‌రెడ్డి, గుండు శ్రీను పాల్గొన్నారు.

విచారణ జరిపించాలి

ఆలేరురూరల్ : త్రిఫ్ట్ పథకం నిధులు దుర్వినియోగం చేశారని దానిపై విచారణ జరిపించాలని కోరుతూ ఆలేరు పట్టణానికి చెందిన చేనేత కార్మిక సంఘం నాయకులు బడుగు జహంగీర్, గుట్టరాజు, మెరుగు శ్రీధర్ శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిక్క శ్రవణ్, ఎలగందుల సిద్దులు, బేతి శ్రీనివాస్, రచ్చ హనుమంత్, నరసింహులు, కటకం సత్యనారాయణ, చింతకింది రమేష్, చిట్టిమల్లు సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి

భువనగిరిటౌన్ : యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. యూత్ డిక్లరేషన్ అమలు చేయాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి జగన్ వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కే రియాజ్, ఎండి సాజిద్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని రాస్తారోకో

రామన్నపేట: పెండింగ్ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ రామన్నపేట మండల తుమ్మలగూడెం గ్రామంలో ఆ గ్రామ పంచాయతీ కార్మికులు శుక్రవారం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ గొరెగే సోములు, పంచాయతీ వర్కర్స్ యూనియస్ జిల్లా అధ్యక్షుడు బందెల భిక్షం, గాదె ఎల్లయ్య, నకిరేకంటి రాము, స్వామి, అంజయ్య, నాగరాజు, సాలమ్మ, లక్ష్మమ్మ, సుగుణమ్మ, జయమ్మ, నవనీత పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి



భువనగిరి : పట్టణంలోని హౌసింగ్ బోర్డుకాలనీలో గల షెడ్లను రెడ్ క్రాస్ భవన నిర్మాణానికి కేటాయించాలని కోరుతూ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు దిడ్డి బా లాజీ, సద్ది వెంకట్‌రెడ్డిలు శుక్రవారం ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.